



డ్రోన్ ద్వారా వస్తున్న లైటింగ్

షోను తిలకిస్తున్న నగర ప్రజలు



# నగర అభివృద్ధి కండ్ల ముందు కనిపిస్తున్నది

- రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్
- కేబుల్ బ్రిడ్జిపై ఆకుట్టుకున్న ప్రదర్శనలు
- హాజరైన రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్
- రేపు సాయంత్రం డ్రోన్ షో

### అభివృద్ధి పథంలో కరీంనగర్



కరీంనగర్ అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి గంగుల కమలాకర్ ఎంతో కృషి చేస్తున్నారు. కరీంనగర్‌పై ప్రేమతో అభివృద్ధి పనులకు సీఎం కేసీఆర్ వేల కోట్లు నిధులు మంజూరు చేస్తున్నారు. దీంతో కరీంనగర్ అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నది. దీన్ని నగరవాసులు స్వాగతించాలి.

**-బోయినపల్లి వినోద్‌కుమార్, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు**



మాట్లాడుతున్న మంత్రి గంగుల కమలాకర్

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 7 : కరీంనగర్ అభివృద్ధి కండ్ల ముందు కనిపిస్తున్నదని, నగరం పర్యాటకంగా అభివృద్ధి చెందితే ఇక్కడి ప్రజలకు వ్యాపార, ఉద్యోగావకాశాలు భారీగా పెరుగుతాయని రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని కేబుల్ వంతెనపై శనివారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలను ఆయన రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, మేయర్ వై సునీల్ రావు, కలెక్టర్ డాక్టర్ గోపితో కలిసి ప్రారంభించారు. ఈ క్రమంలో నిర్వహించిన ప్రదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయి. రాష్ట్ర టూరిజం శాఖ ఆధ్వర్యంలో తీగల వంతెనపై లేజర్‌షో, డ్రోన్ షో నిర్వహించిన జిల్లా వాసులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఇందులో భాగంగా హైదరాబాద్ నుంచి హాజరైన కళాకారుల పాటలు స్థానిక యువతను ఉర్రూతలూగించాయి. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ, నగరం పర్యాటకంగా, ఆధ్యాత్మికంగా అభివృద్ధి చెందుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్, డిప్యూటి మేయర్ చల్ల స్వరూపారాణి-హరిశంకర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్ గౌడ్, కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు. కాగా, సాంకేతిక కారణంతో డ్రోన్ షో వాయిదా పడగా, ఆదివారం సాయంత్రం 7 గంటలకు కార్యక్రమం తిరిగి నిర్వహించేందుకు అధికారులు ఏర్పాటు చేయనున్నారు.

పాట పాడుతున్న కళాకారులు



**PUBLIC NOTICE**

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Huzurabad Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to title Billa Manjula, W/o: Mahendar Reddy, (D/o: Bellampally Kodanda Ram Reddy), Age: 45 years, Occ: House hold, R/o: H.No. 2-7, Kandugula village Huzurabad mandal of Karimnagar dist by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice otherwise, later objections will not bind my client in this regard

**SCHEDULE OF THE PROPERTY**

In Kandugula revenue village, a country tiled house bearing number 2-7, total place to an extent of 476.48 Square yards its equivalent to an extent of 398.33 Square meters, in which a constructed country tiled house was to an extent of 1128.50 Square feets and open place to an extent of 351.10 Square yards, within the boundaries

North: 15' feets GP Gally
South: House belongs to Ravula Komal Reddy
East: Own Place
West: House belongs to Kondi Sammireddy
Is situated Kandugula village Huzurabad mandal of Karimnagar dist
Date: 07-10-2023

Sd/- **G. LAXMANA MURTHY,** Advocate
Huzurabad. Cell No. 94403 69866

**PUBLIC NOTICE**

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Huzurabad Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to title Vodnala Murali, S/o: Late Veeresham, Age: 49 years, Occ: RMP Doctor, R/o: H.No. 3-78/a, Thadikal village Shankarapatnam mandal of Karimnagar dist by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice otherwise, later objections will not bind my client in this regard

**SCHEDULE OF THE PROPERTY**

In Thadikal revenue village, a country tiled house roof & tin sheet roof house bearing number 3-78/A total place to an extent of 290.90 Square yards its equivalent to an extent of 243.19 Square meters, in which a constructed country tiled roof house was to an extent of 678.96 Square feets and tin sheet roof house was to an extent of 482.96 Square feets and open place to an extent of 161.80 Square yards, within the boundaries

North: Way,
South: House belongs to Nam Narayana
East: GP Road
West: House belongs to V. Narsimhaswamy and V. Jagan and V. Venkatesh
Is situated Thadikal village Shankarapatnam mandal of Karimnagar dist
Date: 07-10-2023

Sd/- **G. LAXMANA MURTHY,** Advocate
Huzurabad. Cell No. 94403 69866

# ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దు

- అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు
- సుంకె రవిశంకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్
- ఎమ్మెల్యే సుంకెతో కలిసి రేవెల్లిలో తెలంగాణ తల్లి, అంబేద్కర్ విగ్రహావిష్కరణ




అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళులర్పిస్తున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్

చొప్పదండి, అక్టోబర్ 7: అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ నాయకులు చెప్పే మాయమాటలను నమ్మి ఓటేస్తే ఐదేళ్లు గోసపడుతామని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని రేవెల్లిలో శనివారం ఆయన ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌తో కలిసి అంబేద్కర్, తెలంగాణ తల్లి విగ్రహాలను ఆవిష్కరించారు. అనంతరం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ, భారతదేశాన్ని ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేసిన మహానుభావుడు అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలతోనే మనకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడినట్లు గుర్తు చేశారు. దేశంలోనే అతి పెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయించడంతో పాటు సచివాలయానికి అంబేద్కర్ నామకరణం చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, తొమ్మిదేళ్లలో జరిగిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటు వేసి సుంకె రవిశంకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్, ఎంపీపీ చిలుక రవీందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం చుక్కారెడ్డి, వైస్ చైర్మన్ చీకట్ల రాజశేఖర్, సర్పంచ్ కొత్తూరి లింగమ్మ, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు గుంట రవి, సర్పంచులు పెద్ది శంకర్, సురేశ్, మాజీ జడ్పీటీసీ ఇప్పనపల్లి సాంబయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్‌గౌడ్, మాజీ వైస్ చైర్మన్ కొత్త గంగారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ నియోజకవర్గ యువజన విభాగం ఇన్‌చార్జి బందారపు అజయ్‌కుమార్‌గౌడ్, ఉపసర్పంచ్ కొమురయ్య, నాయకులు మాచర్ల వినయ్, తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, కొత్తూరి రాజేందర్, రవీందర్, గన్ను శ్రీనివాస్‌రెడ్డి, గాండ్ల లక్ష్మణ్, కుమార్, నెరుమట్ల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

### ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధి చేసా

తనను ఆశీర్వదించి మరోమారు ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ హామీ ఇచ్చారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని పేర్కొన్నారు. ఎన్నికల ముందు వచ్చే నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. అందుబాటులో ఉండి ప్రజల కోసం పని చేస్తానని చెప్పారు.

**-సుంకె రవిశంకర్, ఎమ్మెల్యే**



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్, ఎమ్మెల్యే